మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 20.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 356 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఇంగ్లండ్ పర్యటనలో కేటీఆర్

నేడు, రేపు 'ఆక్స్‌ఫర్డ్' సదస్సుకు హాజరు ›9

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఇరాన్ దాడిలో దెబ్బతిన్న ఇజ్రాయెల్‌లోని సొరొక దవాఖాన నుంచి వెలువడుతున్న పొగ

# వార్‌లోకి అగ్రరాజ్యాలు!

## ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధంతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు

- మధ్యవర్తిత్వం వహిస్తానన్న పుతిన్
- ముందు ఉక్రెయిన్‌పై తేల్చుకోమన్న ట్రంప్
- యుద్ధంలోకి అమెరికా దిగితే తీవ్ర పరిణామాలు తప్పవని రష్యా వార్నింగ్
- ఇరాన్ మీద దాడిపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామన్న వైట్‌హౌస్

ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్నది. రెండు అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యా మధ్య పెను ఉద్రిక్తతలకు ఇది కారణమవుతున్నది. రెండు దేశాలు చెరో పక్షాన నిలుస్తుండటంతో ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమోనన్న ఆందోళన ప్రపంచ దేశాలలో వ్యక్తమవుతున్నది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు తాను సిద్ధమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బుధవారం ప్రతిపాదించగా, ముందు ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంపై మధ్యవర్తిత్వం చేసుకోండని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ క్రమంలో అమెరికాకు రష్యా గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధంలో అమెరికా జోక్యం చేసుకుంటే తామూ రంగంలోకి దిగుతామని, తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. కాగా, ఇజ్రాయెల్‌లోని బీర్‌షెబాలో ఉన్న దవాఖానపై ఇరాన్ విరుచుకుపడింది. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించిన ఇజ్రాయెల్, ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అంతం చేస్తామని హెచ్చరించింది. ›11

## 'హెచ్‌సీయూ' కేసుల ఎత్తివేత ఏమైంది?



- న్యాయస్థానం బెయిల్ మంజూరుతో బయటకు వచ్చిన విద్యార్థులు ›3
- కేసులను కొట్టివేస్తామని రెండు నెలల క్రితం డిప్యూటీ సీఎం హామీ
- పోలీసులకు ఆదేశాలివ్వని సర్కార్, ఇంకెప్పుడిస్తారని విద్యార్థుల ప్రశ్న



మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి సబిత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి తదితరులు ›12

## రైతాంగంపై కాంగ్రెస్ వివక్ష

- రంగారెడ్డి జిల్లా పరిధిలో రైతుభరోసా ఇవ్వరా?
- ఇక్కడ ఉన్న వారు రైతులు కాదా?: సబిత ఫైర్
- వెంటనే చెల్లించాలని మంత్రి తుమ్మలకు వినతి

## సీపీ ఆదేశాలు బేఖాతర్

- వరంగల్ తూర్పు పోలీసుల అత్యుత్సాహం ›6
- మెమోలు లెక్కచేయక.. కాంగ్రెస్ నేతకు సేవలు
- మళ్లీ కొండా మురళికి ఎస్కార్ట్‌గా ఇద్దరు ఎస్సైలు
- బందోబస్తు డ్యూటీలో మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్, చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి

# వద్దులే రేవంత్!

- పుట్టిన రోజునాడూ సీఎంను దగ్గరకు రానివ్వని రాహుల్‌గాంధీ
- కలిసి శుభాకాంక్షలు చెప్తానని అగ్రనేతను కోరిన ముఖ్యమంత్రి
- పలువురు రాష్ట్రాల నేతలను కలిసిన రాహుల్.. రేవంత్‌కు నో!
- ఆఖరికి ఎంపీ మల్లు రవికి కూడా దొరికిన అపాయింట్‌మెంట్
- విచార వదనంతోనే ఢిల్లీలో అధికారిక కార్యక్రమాలకు రేవంత్



గురువారం ఢిల్లీలో రాహుల్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఓ కాంగ్రెస్ కార్యకర్త

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకు ఆ పార్టీలోని చోటామోటా లీడర్ల నుంచి ముఖ్యమంత్రుల వరకు పోటీపడుతుంటారు. ఆయన దృష్టిలో పడేందుకు సేవా కార్యక్రమాలు చేసేవారికి లెక్కే లేదు. అదే కోవలో గురువారం రాహుల్‌కు బర్త్‌డే విషెస్ చెప్పేందుకు 'బనకచర్ల' వివాదాన్ని కారణంగా చూపుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఫ్లైట్ ఎక్కేశారు. కానీ ఎప్పటిలాగే బర్త్‌డే విషెస్ చెప్పే అవకాశం రేవంత్‌కు దక్కలేదు. రాష్ట్ర ఎంపీ మల్లు రవి దర్జాగా వెళ్లి బర్త్‌డే విషెస్ చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన అనేక మంది కాంగ్రెస్ నాయకులకు రాహుల్ అపాయింట్‌మెంట్ ఇచ్చినా.. యథాప్రకారం రేవంత్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. తెలంగాణ సీఎం ఢిల్లీలో దిగగానే ›6వ పేజీలో


PATANJALI®

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు అత్యంత ఉజ్వలమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేద్దాం

### యోగాతో సుసంపన్నమైన భారతదేశం: స్వామి రాందేవ్ జీ గారి పిలుపు

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు స్వామీజి నాయకత్వంలో యోగా-వ్రతులు మరియు స్వదేశీ-వ్రతులుగా మరియు ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సమర్థవంతమైన, ఐక్యమైన మరియు అత్యంత ఉజ్వలమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేద్దాం. పతంజలి ద్వారా యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ గత మూడు దశాబ్దాలుగా, ప్రపంచంలోని 200 దేశాల్లో 200 కోట్లకు పైగా ప్రజలకు ఆధ్యాత్మికతను మేల్కొలపడంతో పాటు, వ్యాధి మరియు వ్యసనాల నుండి విముక్తి మార్గాన్ని చూపించాము. ఇది లక్షలాది రూపాయలను ఆదా చేయడమే కాకుండా, ఆధ్యాత్మిక మరియు సనాతన జీవన విధానానికి పునాది వేసింది.



ప్రపంచంలోనే అతి పెద్ద యోగ గురువు

యోగ నేర్చుకొనుటకు యోగ ఋషి స్వామి రామ్‌దేవ్ మహరాజ్‌తో నేరుగా అనుసరించండి

ప్రతిరోజు ఉ.5.30గం. నుండి 7.30 గం. మరియు రా.8.గం. | INDIA TV ప్రతిరోజు ఉ.7.56 గం.కు

### 'మేలుకొల్పు దేవుడు'

దేశంలోని అగ్రశ్రేణి సాధువులు మరియు జ్ఞానులు సహా కోట్లాది మంది ప్రజలు స్వామి జి మహారాజ్‌ను ''మేలుకొల్పు దేవుడు''గా భావిస్తారు, ఆయన దేశవ్యాప్తంగా 25 లక్షల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి 10 కోట్లకు పైగా ప్రజలకు యోగా శిక్షణను ఇచ్చారు మరియు మానవాళికి నిస్వార్థ మరియు ఎటువంటి కోరికలేని సేవను అందించే కోటి మందికి పైగా అంకితభావంతో పనిచేసే స్వచ్ఛంద సేవకులను సిద్ధం చేశారు. పతంజలికి చెందిన ఈ శిక్షణ పొందిన యోగి సోదరులు మరియు సోదరీమణులు దేశంలోని ప్రతి గ్రామం, నగరం, వీధి మరియు ప్రాంతంలో లక్షకు పైగా యోగా శిబిరాలు సాధారణ యోగా తరగతుల ద్వారా ప్రజలలో ఆరోగ్య మరియు అవగాహన సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఉదయాన్నే లేచి యోగా సాధన చేసే ఈ విప్లవం భారతదేశాన్ని కొత్త దిశ వైపు నడిపిస్తోంది.



**స్వార్థంలేని మానవ సంక్షేమం కోసం ప్రచారం** 10000 పైగా పతంజలి సెంటర్లు మరియు 2500 అర్హత కలిగిన మరియు శిక్షణ పొందిన వైద్యుల ద్వారా యోగా, ఆయుర్వేదం మరియు స్వదేశీ రంగాలలో పతంజలి దేశవ్యాప్తంగా విస్తృత సేవలను అందిస్తోంది. ఆర్థిక పరంగా మనం దీనిని అంచనా వేస్తే, ఈ సహకారం దేశ నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. పతంజలి యొక్క ప్రతీ ప్రాజెక్ట్ భారత మాతకు సేవకు అంకితం చేయబడింది.

**స్వదేశి నుండి శ్రేయస్సు: చారిటి కొరకు శ్రేయస్సు:** 1765 మరియు 1900 మధ్య ఆక్స్‌ఫామ్ గ్లోబల్ (యుకే) మరియు ఇతర ఏజెన్సీల సర్వే ప్రకారం, భారతదేశం నుండి విదేశీ కంపెనీలు 100 ట్రిలియన్ డాలర్లకు పైగా దోచుకున్నాయి మరియు ఈ దోపిడి నేటికి కొనసాగుతుంది. భారతదేశాన్ని ఆర్థిక సూపర్ పవర్ ''చారిటి కొరకు శ్రేయస్సు''గా మార్చడంలో సహాయపడుతూనే స్వదేశీ ఉద్యమం ద్వారా ఈ దోపిడిని ఆపాలని స్వామిజీ దృఢంగా నిశ్చయించుకున్నారు. పతంజలి తన లాభాలలో 100% భారతమాత నిస్వార్థ సేవలో పెట్టుబడి పెట్టింది, పెడుతోంది మరియు కొనసాగిస్తుంది.

**భారతీయ శిక్షా బోర్డ్ ద్వారా మెకాలే విద్యా వ్యవస్థ నుండి విముక్తి** 1835 తర్వాత బ్రిటీష్ వారు ఆచరణలోకి తెచ్చిన మెకాలే విద్యా వ్యవస్థ నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి పతంజలి గురుకులం మరియు ఆచార్యకులం వంటి ఇన్‌స్టిట్యూట్స్ భారతీయ శిక్షా బోర్డు మార్గదర్శకత్వంలో బలమైన వ్యక్తిత్వం మయు నాయకత్వ లక్షణాలతో పిల్లలను సిద్ధం చేస్తున్నాము. ఇంకా లక్షలాది పాఠశాలలను భారతీయ శిక్షా బోర్డుతో అనుబంధం చేయడం ద్వారా, మేము ఒక కొత్త భారతదేశాన్ని నిర్మిస్తున్నాము. మీ పిల్లలకు పతంజలి గురుకులం, ఆచార్యకులం, పతంజలి విశ్వవిద్యాలయాలలో విద్యను అందించండి మరియు జాతి నిర్మాణ మహా యజ్ఞంలో మీ పాత్రను పోషించండి.

**ఆరోగ్య విప్లవం: హెల్తీ ఇండియా** పతంజలి వెల్నెస్, యోగ్‌గ్రమ్ మరియు నిరామయం వంటి ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ చికిత్సా కేంద్రాలు చరక్, సుశ్రుత్, ధన్వంతరి మరియు పతంజలి వంటి గొప్ప ఋషుల నుండి వచ్చిన సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా శాస్త్రీయ పరిశోధనలతో స్థాపించబడ్డాయి. ఈ కేంద్రాల ద్వారా కోట్లాది మంది ప్రజలు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా మారుతున్నారు. ప్రతీ వ్యక్తి స్వయంగా యోగా చేయాలని మరియు పది మందిని యోగా చేయమని ప్రోత్సహించాలని స్వామీజి విజ్ఞప్తి. అవగాహన ఉన్న వారిలో 1% మంది కూడా ఉదయం యోగా చేసి, యోగా నిర్దేశించిన సనాతన జీవన విధానాన్ని అవలంబిస్తే, భారతదేశ ఆరోగ్య బడ్జెట్ ఒక రోజు సున్నాకి తగ్గవచ్చు.

**పరిశోధన మరియు పరిష్కారం: సైన్స్ మరియు సంప్రదాయం సమూహం** పతంజలి వద్ద 500 మందికి పైగా శాస్త్రవేత్తలు కాలేయం, మూత్రపిండాలు, గుండే, మెదడు మరియు శ్వాసకోశ వ్యవస్థ వ్యాధుల కొరకు సంవత్సరాల తరబడి పరిశోధన తర్వాత రుజువు-ఆధారిత ఔషధాలను అభివృద్ధి చేశారు. మన శాస్త్రవేత్తలు 5000 కంటే ఎక్కు పరిశోధన ప్రోటోకాల్స్ మరియు పరిశోధన పత్రాలు 500 కంటే ఎక్కువ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి. పరిశోధన మరియు రుజువు-ఆధారిత ఔషధాల వ్యవస్థగా ఆయుర్వేదం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడంలో ఇది ముఖ్య పాత్ర పోషించినది.

**యోగధర్మం ఇప్పుడు యుగధర్మంగా మారాలి: సనాతనం ఒక్కటే పరిష్కారం** సనాతన ధర్మం ప్రపంచానికి అవసరం. యోగా మరియు సనాతన విలువల ద్వారా పతంజలి ఒత్తిడి, వ్యాధులు, సామాజిక మరియు సాంస్కృతిక క్షీణతతో పోరాడుతున్న ప్రపంచానికి కొత్త దిశానిర్దేశం చేస్తోంది. రండి, యోగధర్మం ఆధారంగా సనాతన జీవన విధానాన్ని స్వీకరించండి.

**ఐదు గొప్ప విప్లవాలకు పిలుపు** విద్య, వైద్య, ఆర్థిక మరియు సాంస్కృతిక బానిసత్వం నుండి విముక్తి కల్పిస్తూనే భారతదేశాన్ని ఆర్థికంగా మరియు ఆధ్యాత్మికంగా శక్తివంతంగా మార్చడానికి పతంజలి కృషి చేస్తోంది. పతంజలి లక్షకు పైగా ఆవులను పెంచి పోశిస్తోంది మరియు ఆవులను రక్షించడానికి ఒక పెద్ద కార్యాచరణతో పని చేస్తోంది.

పతంజలి యొక్క స్వచ్ఛమైన మరియు సాత్వికమైన ఉత్పత్తులను ఉపయోగించండి, కల్తీ అనే విషం నుండి మీ పిల్లలను మరియు కుటుంబాన్ని కాపాడుకోండి.

